సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 02, జనవరి 2025 పేజీలు - 8

# నూతన సంవత్సరం అందరికి కలిసి రావాలి

## రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : 2025 నూతన సంవత్సరం అందరికి సకల శుభాలు అందించాలని ప్రతి ఒక్కరికి కలసి రావాలని రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం ఆయన నివాసంలో భారీకేక్‌ను కట్ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ యేడాదికి ఆ యేడాది అభివృద్ధి రెట్టింపు అవుతుందని ప్రజల జీవనస్థితిగతులు మారడంతో పాటు ప్రతి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ సంవత్సరం మరింత అభివృద్ధిని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. అందరి సంక్షేమాన్ని ఆకాంక్షించి పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. అనంతరం బాలెంల గ్రామం నుంచి వచ్చిన తంతెనపల్లి సతీష్ రమేష్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలెంల గ్రామ సర్పంచ్ మారెపల్లి ప్రభాకర్, ఆలకుంట్ల ముత్తిలింగం, శివరాత్రి బుచ్చిబాబు, పేర్ల సైదులు, మామిడి శశికుమార్‌తోపాటు కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీఉల్లా, సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, ఎర్రంశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయింపు

### – సమాజాన్ని ప్రభావితం చేసే సత్తా న్యాయవాదులే

### – త్వరలో తెల్లరేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ

### – రాష్ట్ర నీటిపారుదల,పౌరసర ఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో సాగు, తాగు, రోడ్లు, ప్రభుత్వ విద్యాసంస్థల సంస్థల వంటి రంగాల అభివృద్ధి కొరకు పెద్ద ఎత్తున నిధులు ఇప్పటికే కేటాయించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నూతన సంవ త్సరం పురస్కరించుకుని పట్టణంలోని సబ్‌జైలును ఆయన సందర్శించారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువా, పూలమాలలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే సత్తా న్యాయవాదులకు మాత్రమే ఉన్నదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు న్యాయవాదులు పాత్ర చరిత్రాత్మకమైనదని న్యాయవాదులను ప్రశంసించారు. నూతనంగా న్యాయస్థానాల భవన సముదాయాల నిర్మాణం కొరకు ఇప్పటికే రెండెకరాల 35కుంటల ప్రభుత్వ భూమిని రామస్వామి గుట్ట వద్ద న్యాయవాదుల కోరిక మేరకు కేటాయించామని,బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి కోరిక మేరకు మరో ఎకరం స్థలాన్ని కూడా కేటాయించబోతున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో తెల్లరేషన్‌కార్డులందరికి ఒక్కొక్కరికి ఆరుకేజీల చొప్పున సన్నబియ్యం ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఇది రాజకీయ చరిత్రలో మరువలేని ఘట్టమన్నారు. బీడు భూములను సాగుభూములుగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.తన అభ్యున్నతి కొరకు,గెలుపు కొరకు తన వెన్నంటి ఉన్న నియోజకవర్గ ప్రజలకు, న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ధాన్యపు గింజను మిగతా 2లో

# మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు చేయాలి

### – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్,మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని మేళ్లచెర్వు మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే మేళ్లచెర్వు మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మేళ్లచెర్వు శివాలయంలో మంత్రి ఉత్తమ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జాతరకు 5 నుండి లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు సదుపాయాలు కల్పించాలన్నారు. పార్కింగ్, తాగు నీటివసతులు, శానిటేషన్ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శివాలయం రాజగోపురం కోసం రూ.55 లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశామన్నారు. వైద్యం, విద్యుత్, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిపించారని అన్నారు. 1994 నుండి మేళ్లచెర్వు మండల ప్రజలు ఎంతో ఆత్మీయత చూపిస్తున్నారని అన్నారు. గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మర్మత్తులు చేయిస్తానన్నారు. కార్యక్రమంలోఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ జ్యోతి, ఆలయ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, ఈవో గుజ్జుల కొండారెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు...

### నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : జిల్లా ప్రజల భద్రత కొరకు, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు ముందస్తుగా జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకోవడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరిగినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలను, యువతను ముందస్తుగా అప్రమత్తం చేసి ప్రమాదరహిత వేడుకలను చేసుకోవాలని పెద్దలు, తల్లిదండ్రులు అందరితో కలిసి సంతోషంగా ఇండ్లలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకున్నామన్నారు. డిజెలు, బాణాసంచా, త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్‌లు, బహిరంగ మద్యపానం, రోడ్లపై కేక్‌కటింగ్‌లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే జిల్లాలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదన్నారు. జిల్లావ్యాప్తంగా పోలీసులు అర్ధరాత్రి దాటే వరకు విస్తృతంగా ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించారు. పోలీసు వారు సూచనలు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై డిసెంబర్ 31 రాత్రి సుమారు 800 లకుపైగా మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేసినట్లు వివరించారు. తాగి వాహనాలు నడుపుతున్న 200 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 89 వాహనాలపై కేసులు చేసినట్లు తెలిపారు. ఉత్సవం, వేడుకలు ఏవైనా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా సంతోషంగా జరుపుకోవాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

### కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లాలోనే

# ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

### - కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి

### - 3 లక్షల రూపాయల నిధులతో ముమ్మరంగా సంసిద్ధం చేస్తున్న స్టేజి, ఆట స్థలం

### - ప్రతి పేదింటి బిడ్డకు అండగా ఉంటాం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి అన్నారు. బుదవారం నూతన సంవత్సరం సందర్భంగా సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ కొంపల్లి, చుట్టూ పక్కన గ్రామాల విద్యార్థిని విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారని వారి భవిష్యత్ కోసం స్కూల్ ఆవరణలో రూ.3 లక్షల రూపాయల నిధులతో స్టేజి నిర్మాణం, ఆట స్థలాన్ని తర తరాల ఎప్పటికీ ఉండే విధంగా సంసిద్ధం చేస్తున్నామన్నారు. హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు మూడు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అందుకు స్కూల్‌కి కావలసినా మౌళిక వసతులను తమ తల్లి వెదిరే పూలమ్మ మిగతా 2లో

# ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని అనాజిపురం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు 41 రోజుల దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై వెళ్తున్న సందర్భంగా ఇరుముడి మహోత్సవానికి పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ దీక్ష పూర్తి చేయడం చాలా పుణ్యఫలమని, అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, మట్టయ్య, మండల యువజన పార్టీ నాయకులు శివ నాయక్, నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# పద్యనాటక కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః పద్యనాటకాల (పౌరాణిక) కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ నాటక సమాజాల జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో శ్రీసీతారా మాంజనేయ నాట్యకళామండలి కళాకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన కళాకారులకు పెన్షన్లు, ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కనుమరుగు అవుతున్న పౌరాణిక, సాంఘీక, నాటిక, నాటకాల కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి అవి కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయనను పొట్లపహాడ్ కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల జిల్లా ప్రచార కార్యదర్శి ధనియాకుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ధనియాకుల సత్యనారాయణ, పద్యనాటక సీనియర్ కళాకారులు చల్లా సత్యనారాయణ రెడ్డి, నారాయణ సత్యనారాయణ రెడ్డి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, నారాయణ పుల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి నూకల రాజ్యలక్ష్మి, ఎల్లయ్య, శ్రవణ్‌రెడ్డి, నరసింహాచారి, అంజిరెడ్డి, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కొనుగోలు చేసిందని,సన్నరకం ధాన్యానికి రూ.500ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. హుజూర్‌నగర్‌తో పాటు రాష్ట్ర హైకోర్టు నూతన భవన సముదాయా లను నిర్మించ తలపెట్టామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, ఏజిపిలు శ్రీనివాసుల రేణుకాదేవి, బాణోతు సురేష్‌కుమార్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నారపరాజు శ్రీనివాసరావు,నట్టె సత్య నారాయణ, ఎం.ఎస్ రాఘవరావు,ప్రదీప్తి, దీపిక, మీసాల అంజయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండరు, డైరీని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, రాష్ట్ర టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల తోనే సమాజ చైతన్యం కలుగుతుందని ఉపాధ్యాయులకు తప్పకుండా ప్రభుత్వం అన్ని రకాలుగా సముచిత స్థానం ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, రామిశెట్టి శ్రీనివాసరావు, వెంకటరమణ రూప్లా నాయక్, సత్తూరి బిక్షం, బూర వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, భాస్కర్ రావు, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

**సుధా బ్యాంకు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

కోదాడ పట్టణంలో సుధా బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఖాతాదారులకు తిరిగి సేవలందిస్తున్న సుధా బ్యాంక్ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆశయాలకు అనుగుణంగా ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లము గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటాం తెలిపారు. గ్రామంలో ఏ పేదింటి బిడ్డకు ఆపద వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఇప్పటికే గ్రామంలో మా తల్లి వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇక నుంచి కొంపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. అందుకు గ్రామస్తులు, స్కూల్ యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. అందరం కలిసి సమిష్టిగా కొంపల్లి గ్రామాన్ని రాబోయే రోజుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని పెద్దలు చెప్పిన విధంగా మేము పుట్టిన గ్రామానికి ఎప్పటికీ చెరిగే పోయే విధంగా సేవ కార్యక్రమాలు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, మా తల్లి ఆశయాలను ఖచ్చితంగా నెరవేర్చే విధంగా ప్రతి పేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : నిరుపేద మృతురాలి కుటుంబానికి దాత ఆర్థిక సాయం అందజేశారు. రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నల్ల రుక్కమ్మ మృతిచెందగా పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం సామాజికవేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ పరామర్శించి రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్ల ఫౌండేషన్ సభ్యులు మొగులగాని రాజు, కర్ణాకర్, నరెందర్, ప్రభాకర్, గణేష్,ప్రసాద్,భాస్కర్, కనకయ్య, మధు, మనోహర్ నాగరాజు, కమలాకర్, నగేష్, భాస్కర్,దేవి నర్సింహులు, బాలు,జెల్ల బాల్ నర్సయ్య, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ కళాశాల తరలిపోవడానికి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల అసమర్ధతే

## సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మహిళా ఆర్మీ కళాశాల జిల్లా నుండి తరలిపోవడానికి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల అసమర్ధతే కారణం అని ఎమ్మెల్యే, మంత్రి తరలి వెళ్లిన కళాశాలను తిరగి జిల్లాకు తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం పరిధిలోని మెధా కాలేజ్ బిల్డింగ్‌ను పరిశీలించారు. ఈ బిల్డింగ్‌లో రాక్‌ఊడ్ పాఠశాల పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు, జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే,మంత్రుల అసమర్ధత వలన జిల్లాకు చెందిన మహిళా ఆర్మీ కళాశాల ఇతర జిల్లాకు తరలి వెళ్ళిందన్నారు.మెధా కాలేజ్‌లో 2018లో మహిళా ఆర్మీ కళాశాల కుదుర్చుకున్న రెంట్ అగ్రిమెంట్ పిరియడ్ ముగియడంతో రాత్రికి రాత్రే ఘట్కేసర్ పరిధిలోని ప్రిన్స్టన్ కాలేజ్‌కి తరలించారని బయటికి చెప్పుతున్నా ఇందులో ప్రభుత్వ పెద్దల కుట్ర దాగి ఉందని అన్నారు.రెంట్ అగ్రిమెంట్ పిరియడ్ ముగుస్తుండడంతో అప్పుడున్న కాలేజ్ ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ అన్నంపట్లలోని అగ్రికల్చర్ కాలేజీ బిల్డింగ్ యాజమాని శ్రీనివాస్‌రావుతో మాట్లాడి ఆర్మీ కళాశాలను ఇక్కడికి షిఫ్ట్ చేస్తామని తెలిపి అయితే మూడేళ్ల నుండి పడవబడి ఉన్న బిల్డింగ్‌కు మరమ్మతులు చేపట్టాలని గత నాలుగు నెలల క్రితం సూచించడంతో సుమారు 55 లక్షల వెచ్చింది సదరు కాలేజీ యాజమాన్యం ఖర్చు చేసిందన్నారు.పాండు రంగ శర్మ బదిలీపై వెళ్లడంతో రెండు నెలల క్రితం ప్రిన్సిపాల్‌గా వచ్చిన నిరూప,సోషల్ వెల్ఫేర్ గురుకుల డిపార్టమెంట్ జాయింట్ సెక్రెటరీ శారద అన్నంపట్ల కాలేజీ బిల్డింగ్ పరిశీలకు వచ్చి ప్రహరీ గోడ కావాలి ఇంకా ఇతరాత్ర పనులు కావాలని చెప్పి తొందర్లో ఈ కాలేజీకి షిఫ్ట్ చేస్తామని చెప్పి రాత్రికి రాత్రే ఘట్కేసర్ కాలేజీని తరలించడం చూస్తుంటే దీని వెనకాల జిల్లా నుండి మహిళా కళాశాలను తరలించే కుట్ర దాగిందన్నారు.ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే చొరవచేసి తరలిపోయిన మహిళా ఆర్మీ కళాశాలను తిరిగి జిల్లాకు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్న జిల్లాకు మరిన్ని విద్యాసంస్థలు అవసరమని, ఉన్నటువంటి విద్యాసంస్థలకు కాపాడుకోవాలని అందుకు ప్రభుత్వ పెద్దలు చిత్తశుద్దితో పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు ఒవల్దాస్ సతీష్, శ్రావణ్, శ్రీకాంత్, బాబా పాల్గొన్నారు.



# రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత

**టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వంగవీటి రామారావు**



కోదాడ, మేజర్‌న్యూస్ : రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టిపిసిసి చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మునిసిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్‌లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో రవాణా శాఖ ఎంవిఐ జిలాని ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్, బస్టాండ్ అడ్డాల టాక్సీ డ్రైవర్లకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని, జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రోడ్డు భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. వాహనాల డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. కోదాడ మోటార్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా రవాణా శాఖ ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. జనవరి ఒకటి నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జాతీయ రహదారిపై కోదాడ పరిధిలో ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆయన డ్రైవర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎల్ఎన్ ప్రసాద్, లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డ పరిధిలోని డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఒరిస్సా వలస కూలీ మృతి

కనగల్,మేజర్‌న్యూస్: మండలంలోని ధర్వేశిపురం స్టేజీ సమీపంలోని వ్యవసాయం పొలాల వద్ద బుధవారం ఉదయం 7గ ంటలకు విద్యుత్ ఘాతుకానికి పాల్పడి ఒరిస్సా వలస కూలీ బంధన హోరం(53) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించి ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం ధర్వేశిపురం గ్రామ సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు పొట్టకూటి కోసం వచ్చిన బంధు హోరం బుధవారం ఉదయం పర్వతగిరి గ్రామానికి చెందిన వ్యవసాయం బావి వద్దకు బహిర్భూమికి వెళ్లాడు.అక్కడి ఉన్న విద్యుత్ శాఖ సంబందించిన ఎల్‌టి వైర్ తెగిపడి అక్కడికక్కడే మృతి చెందాడు.కనగల్ పోలీసులకు సమాచారం అందివ్వగా విచారణ చేపట్టి బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టు వైఫల్యం వలన,లేక విద్యుత్ అధికారుల,వ్యవసాయ దారుడు యాదయ్య నిర్లక్ష్యంతో మృతి చెందడా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చే సుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.మృతుని మేన అల్లుడు దిలిప్ లక్రా పిర్యాదు మేరకు మృత దేహాను నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృత దేహాను ఒర్సికు తరలించారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో భిక్షం అడుక్కుంటున్న గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో కింద పడిపోవడంతో 108 సిబ్బంది ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ నరేష్ బుధవారం తెలిపారు. చనిపోయిన వ్యక్తి వయస్సు సుమారు 40 -45 సంవత్సరాలు ఉంటుందని, అరడుగుల ఎత్తు ఉన్నాడని, సదరు వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే 8712686053 నెంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

# సాయి బృందావనంలో పోటెత్తిన భక్తులు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో బుధవారము నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలో రెండవ శిరిడీగా పిలవబడే సాయి బృందావనంలో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా సాయి బృందావనం చైర్మన్ గంటా నారాయణ స్వామీజీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పెద్ద అంబర్ పేట్ కౌన్సిలర్ రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి బృందావనం ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి**

# ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండలం పరిధిలోని కనుముక్కుల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం లో బుధవారము నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయ నిర్వాహకులు ,చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెన్సేషనల్ అగ్రి ప్రైవేట్ లిమిటెడ్ ఎండి తాళ్లూరి సతీష్ కుమార్, ఆలయ పూజారి చిలకమర్రి వంశీకృష్ణాచార్యులు, రాజేష్ భక్తులు పాల్గొన్నారు.

# భూమి తగాదాలలో వ్యక్తి మృతి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : భూమి తగాదాలలో వ్యక్తి మృతి చెందిన సంఘటన లక్ష్మినాయక్ తండాలో చోటుచేసుకుంది. సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... చివ్వెంల మండలంకు చెందిన మృతుడు ధరావత్ శేషు (35) తండ్రి లక్ష్మణ్ వ్యవసాయం చేస్తూ సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అంబులెన్స్‌పై ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తేది.31.12.2024న మృతుడు సూర్యాపేటలో డ్యూటీ దిగి మోటర్‌సైకిల్‌పై ఇంటికి వస్తుండగా మార్గ మధ్యంలో రాత్రి 12గంటల సమయంలో లక్ష్మినాయక్‌తండ దగ్గరలోని కాలువ వద్దకు వచ్చేసరికి అక్కడ మృతుని బాబాయి వెంకన్న కుమారుడు అయిన ధరావత్ దీపక్, అతని స్నేహితులు అయిన ధరావత్ రాజేష్ తండ్రి శివ, ధరావత్ సురేష్ తండ్రి లింగా, జర్పుల ప్రవీణ్ తండ్రి సైదులులు కూర్చొని తాగుతూ అరుస్తుండగా మృతుడు మోటర్‌సైకిల్ ఆపి అక్కడకు వెళ్ళగా గతములో ఉన్న భూమి తగాదాలు మనసులో పెట్టుకొని నేరస్థుడు ధరావత్ దీపక్ మృతునితో పంచాయితీ పెట్టుకొని తన స్కూటర్‌లో పెట్టుకున్న కత్తి తీసి శేషును పొడవగా మిగిలిన వారు సహకరించినారని తెలిపారు. మృతుని భార్య ధరావత్ లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షుడు దీటి సందీప్ అన్నారు. రైతుల పెట్టుబడి సాయంగా పీఎం కిసాన్ కింద ఇస్తున్న రూ6 వేలను రూ.10వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయం లో రైతులు అప్పుల పాలు కాకుండా పెట్టుబడి సాయం అందించేందుకు ప్రధాని మోడీ పీఎం కిసాన్ స్కీం అమల్లోకి తెచ్చి రైతులకు ఏడాది కి రూ.6 వేలు ఇస్తున్నారని, దీంతో దేశంలో కోట్ల మంది రైతులకు ఆరేండ్లుగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులకు మరింత గా చేయూతనివ్వాలన్న సంకల్పంతో ప్రధాని మోడీ పెట్టుబడి సాయాన్ని రూ. 10 వేలకు పెంచారని, రైతుల అభివృద్ధి కోసం ఎంత చేసినా తక్కువేనని, ప్రధాని నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు. పెట్టుబడి సాయం పెంచడం పట్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, రైతుల పక్షాన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గాను రెండు కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ప్రకటించారని, ఈ నిర్ణయంతో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరై వారికి సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. ప్రధాని మోడీ నిరంతరం రైతులు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రధాని మోడీ, బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# అంజయ్య మృతి పట్ల సంతాపం



మోత్కూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర్ల అంజయ్య(65) మృతి చెందడంతో ఆయన మృతి పట్ల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అంజయ్య మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం 10000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, సీనియర్ నాయకులు గుండు యాదయ్య, దేవసరి రాములు, పనస రాములు, మాజీ కో ఆప్షన్ మెంబర్ అష్రఫ్ జానీ, మాజీ వార్డు మెంబర్లు గనగాని యాదగిరి, ఎలుగు గంగమల్లు, ఉదయ్ కుమార్ రెడ్డి, అంజిరెడ్డి, ఎలుగు మత్స్యగిరి, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలండర్‌ను ఆవిష్కరించిన హాలియా సిఐ జనార్ధన్ గౌడ్

హాలియా, మేజర్‌న్యూస్ : స్థానిక హాలియా మున్సిపాలిటీ పరిధిలోని టైమ్ స్కూల్ నందు నూతన సంవత్సర క్యాలెండర్‌ను హాలియా సిఐ జనార్ధన్ గౌడ్ ఆవిష్కరించటం జరిగింది. నూతన సంవత్సరంలో ప్రజలు అందరు ఆయు ఆరోగ్యలతో సుఖ సంతోషాలతో ఉండాలి అని కోరారు. అనంతరం విధార్థులతో అయిన మాట్లాడుతూ సమాజంలో ఎలా ఉండాలి అనేది విద్యార్థి దశ నుండి అలవాటు చేసుకోవాలి అని విద్యార్థులు అందరు ఉన్నత స్థానానికి చేరుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బిఆర్‌యస్ మండల కార్యాలయం ప్రారంభం

## మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో గల ఎస్‌బిఐ బ్యాంక్ పైన నూతన మండల పార్టీ కార్యాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఆర్‌ఎస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని, వచ్చే స్థానిక ఎలక్షన్లలో ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయి అని తెలిపారు. మండల ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వివిధ హొదాలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, మహిళా మణులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ



భువనగిరి, మేజర్‌న్యూస్ : శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి అఖండనేయాభిషేకము మహా పడిపూజ కార్యక్రమాలను అత్యంత నేత్రపర్వంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ రోజు జరిగిన అఖండ నేయాభిషేకా నికి శెట్టి శ్రీకాంత్ సంధ్య దంపతులు దాతలుగా ఉన్నారు మరియు ఈరోజు జరిగిన పడిపూజ కార్యక్రమానికి జైని మధుసూదన్ పద్మ, కందుల పోశయ్య తిరుమల, రామారావు కౌముది , సకిలం రాజేంద్రప్రసాద్ సంధ్యారాణి, ఎల్లా దిలీప్ రెడ్డి దీపిక, రామిడి జంగారెడ్డి మాధవి, రామిడి కూచిరెడ్డి పల్లవి, కనుకల హనుమంత్ రెడ్డి లహరి, దంపతులు పడిపూజ దాతలుగా ఉన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు దిండి సత్యం ప్రధాన కార్యదర్శి, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల రాములు గురుస్వామి, ఉపాధ్యక్షులు ఎంపల్ల బుచ్చిరెడ్డి, చింత రవీందర్, జెయింట్ కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, అయ్యప్ప సేవర్థి కొడిత్యాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు పోల శ్రీనివాస్, బచ్చు నరేందర్, మందడి జితేందర్ రెడ్డి, పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, సుగ్గుల చంద్రశేఖర్, ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన కూలి రేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

## హమాలీల సమ్మెతో రేషన్ షాపులకు నిలిచిపోయిన బియ్యం సరఫరా




భువనగిరి, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జి.ఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లు జి.ఓ ను వెంటనే విడుదల చేయాలని నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్బంగా మెదటి రోజు భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు ఇమ్రాన్ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ హమాలీ, స్వీపర్లకు కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయని దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి నూతన రేట్లు ఇవ్వాల్సి ఉంది. ఇట్టి విషయమై తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగిందని, 3 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ జరిగిన ఒప్పందని అమలు చేయనందున సమ్మె అనివార్యమైందని అయన అన్నారు.జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కూరు, చౌటుప్పల్ రామన్నపేట గోడౌన్‌లలో సుమారు 100 మంది హమాలీలు, స్లీపర్లు పనిచేస్తున్నారని హమాలీల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితం అయ్యాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి జి.ఓను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షుడు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశు రాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఖదీమ్ జామియా ఇస్లామియా

# అరేబియా పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని జలీల్‌పూరలో గత నూట ఒక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఖదీమ్ జామియా ఇస్లామియ అరేబియా ఉర్దూ మీడియం, ఇంగ్లీష్ మీడియం పాఠశాల కు సంబందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్,ఈ సందర్బంగా భువనగిరి నియోజకవర్గం మైనారిటీ ఇతర వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి , స్కూల్ సెక్రటరీ మహమ్మద్ ఖాజాం అహ్మద్,జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్,లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిజాలా వేణుగోపాల స్వామి దర్శనం చేసుకున్న టీడీపీ నాయకులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 2025 నూతన సంవత్సరం సందర్బంగా టీడీపీ నల్గొండ అసెంబ్లీ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండలంలో నెలకొన్న శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా యల్.వి.యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుంది అని, చంద్రబాబు నాయుడు నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రములో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తెలుగు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్ కుమార్, గంగాధర్ స్వరాజ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యుల సమావేశం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో తులసి కాలేజీ ఆఫీసు వద్ద శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యుల సమావేశం బుధవారం యాదగిరిగుట్టలో జరిగింది. ఈ సమావేశంలో స్వామివారి దివ్య విమాన గోపురం బంగారు తాపడం నిమిత్తం ఒక లక్ష ఒక వెయ్యి 1,01,116 రూపాయలు విరాళంగా ఇవ్వడానికి సంఘం తీర్మానించినది. అలాగే వారు దర్శనానికి వెళ్లిన సమయంలో ఇబ్బందులు గురవుతున్నాయని ఈవో భాస్కర్ రావుకు తెలియపరిచారు. ఈ విషయమై ఈవో భాస్కర్ రావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వీ.నరసింహారావు అధ్యక్షులు, బాల నరసయ్య, కార్యదర్శి యాదగిరి, హనుమంతు రావు, నరసింహాచార్యులు, రామ్మోహన్, గుంటు యాదగిరి, ఆంజనేయులు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు గోదాఅమ్మవారి

# కళ్యాణ మహోత్సవ ఆహ్వానపత్రిక అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన జరిగే గోదా అమ్మవారి కళ్యాణోత్సవ ఆహ్వానపత్రికను బుధవారం పట్టణంలోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి అందచేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు అంజయ్య,హరీష్, కవిత,నరసింహారావు, కృష్ణప్రసాద్, హనుమంతరావు, శ్రీనివాసచార్యులు, యరగాని నాగన్నగౌడ్, అరుణ్ కుమార్‌దేశ్‌ముఖ్, ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిని బుధవారం కలసి పుష్ప గుచ్చాన్ని అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య,బొడ్డు గోవిందరావు,రజాక్ బాబా, చిన్నం శ్రీను పాల్గొన్నారు.



**పాలకవీడు :** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని బుధవారం జాన్‌పహడ్ దర్గా ముజావర్ కలసి పుష్పగుచ్చాన్ని అందచేసి దట్టికట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్..వి సుబ్బారావు,మాజీ ఎంపిపి గోపాల్‌నాయక్, మాజీ సర్పంచ్ మోతీలాల్‌నాయక్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి కోరారు. మంగళవారం అర్ధరాత్రి మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి వార్డు ప్రజలు,మహిళ లు, చిన్న పిల్లలతో కలసి కేక్‌కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతా మన్నారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక డ్బంధీ ఏర్పాట్లు చేసిన సిఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సులువ చంద్రశేఖర్, వేముల నాగరాజు, వెలిదండ వీరారెడ్డి, తేజావత్ రాజానాయక్,కారింగుల వెంకటేశ్వర్లు, కుమ్మరి కుంట్ల వెంకటనారాయణ, వెంకటరెడ్డి, కోడిమెల లక్ష్మణ్, వల్లపుదాసు కృష్ణ, పిల్లి శివ,దగ్గుపాటి రమేష్,పగిడి నాగేంద్రబాబు, సంపత్,పార సాయినాయుడు, సాయి,జయంత్ పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్



కుమార్‌రెడ్డిని బుధవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రామాంజీ, సుందరి నాగేశ్వరరావు, పరమేష్,నంద్యాల అంజిరెడ్డి పాల్గొన్నారు.



**చివ్వెంల :** స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట బేతెస్ధ ప్రార్ధన మందిరం నందు బేతెస్ధ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ (హెప్సిబా) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నూతన సంవత్సర ఆరాధనా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్, అరటిపండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజలందరికి, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు ఆశీస్సులతో 2025లో సుఖసంతోషాలతో ఉండాలని భక్తులను దీవించారు. ఈ కార్యక్రమంలో మీసాల తీతు, శీలం రామన్న, యడవెల్లి యేసుపాదం, ఆదిమళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్, రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



**సూర్యాపేట :** జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల



జగదీష్‌రెడ్డిని బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నియోజకవర్గంలో నిర్వహించిన పలు కార్యక్రమాలను విజయవంతం చేయడం పట్ల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు కె.ఎల్.ఎన్.రెడ్డి,బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వీరమల్ల సుందరయ్య పాల్గొన్నారు.



**బీబీనగర్ :** నూతన సంవత్సరం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందించి,శాలువతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



**బీబీనగర్ :** నూతన సంవత్సరం సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి బీబీనగర్ మండల ప్రజలంద రికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరం ప్రజలందరికీ ఆనందం, ఆరోగ్యం, సుభిక్షమైనదిగా ఉండాలని ఆకాంక్షించారు.

**మునుగోడు :** మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ



ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి, కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డిలు నూతన సంవత్సరం సందర్భంగా బుదవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ హైదరాబాద్‌లోనీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేతో ప్రత్యేక సమావేశమై కొంపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను, మన గ్రామ యువత భవిష్యత్తును చర్చించినారు. గ్రామంలో ప్రధానంగా పెద్దచెరువు, అండర్ గౌడ్ డ్రైనేజీ సమస్య, వీధిలైట్లు ఏర్పాటు గురుంచి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా పనులను ప్రారంభించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొంపల్లి గ్రామ కుటుంబీకులకు, శ్రేయోభిలాషులకు, గ్రామ ప్రజలకు ఈ సంవత్సరం అంతా మంచి జరగాలని వెదిరే బ్రదర్స్ ఆకాంక్షించారు.

**మునుగోడు :** మండలంలోని ఎలగల గూడెం గ్రామానికి చెందిన యువజన



కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోనీ ఎంఎల్ఏ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఎంఎల్ఏ సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అద్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్బనబోయిన రామ్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జాల మణి, మునుగోటి సాయిలు ఉన్నారు.

**రాజాపేట :** నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల




ఐలయ్యకు బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మెల్యే అనివాసంలో రాజపేట కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె వెంకయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజనరేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్,కళ్లెం పాండు ఉన్నారు.



**యాదగిరిగుట్ట :** 2025 నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డిని, బీసీ సంక్షే మ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ని, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

**మోత్కూర్ :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ



గ్రామాలలో కొత్త సంవత్సరం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం రాత్రి నుంచే సంబరాలు జరుపుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాణాసంచా, డిజె డాన్స్ లతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఇండ్ల ముందు రంగులతో ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. నూతన సంవత్సరం మొత్తం అంతా మంచి జరగాలని కోరుకున్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటల ఒక్క సెకండ్ కాగానే యువకులు, మహిళలు, చిన్నారులు, వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు వీధుల్లోకి వచ్చి 2024కు వీడ్కోలు పలుకుతూ 2025కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాడవాడలో, వీధి వీధిలో కేకులు కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయాలకు ప్రజలు పోటెత్తారు. కొత్త సంవత్సరం సందర్భంగా బుధవారం కోదాడకు వచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

***కుమ్మక్కైన బేకరీ యజమానులు***

ఎప్పుడు లేని విధంగా 2025 కొత్త సంవత్సరం సందర్భంగా కోదాడ పట్టణంలోని బేకరీ యాజమాన్యం అంతా కుమ్మక్కయ్యారు. గతంలో కేజీ కేకు 100 నుంచి 150 అమ్మడంతోపాటు వన్ లీటర్ బాటిల్ థమ్సప్ ఉచితంగా ఇచ్చేవారు. ఇప్పుడు అలా కాకుండా ఒక కేజీ కేకును 200 చేసి ఆఫర్లను తీసివేశారు. గతంలో పోటీలు పడే ఆఫర్లు ఇచ్చి అమ్మిన బేకరీ యజమానులు, ఇప్పుడు ఒకటి కావడంతో ప్రజలు గుసగుసలాడుకున్నారు.

***కిటకిటలాడిన మద్యం షాపులు చికెన్ సెంటర్లు***

న్యూ ఇయర్ సందర్భంగా మద్యం షాపులు బెల్ట్ షాపులు చికెన్ సెంటర్లు కిటకిటలాడాయి. భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఏ షాపు వద్ద చూసిన వందల మంది కనిపించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. మద్యం మత్తులో రోడ్లపై హల్చల్ చేసిన పలువురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏదేమైనా కొత్త సంవత్సర వేడుకలు నియోజక వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి.ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పర్యాటక శాఖ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు పారా సీతయ్య, ఎర్నేని కుసుమ, తోపాటు నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు అన్ని శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# భరిగేలా దుర్గ ప్రసాద్ ధర్మ సమాజ్ పార్టీ రీజినల్ కో ఓఆర్డినేటర్ ఎన్నిక

## ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా కమిటీ తరపున ఆహ్వానం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ మెజార్టీ 90% ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ,లకు మహనీయులు కలలు గన్న రాజ్యాధికారం సాధించాలని డా,, విశారదన్ మహారాజ్ నాయకత్వంలో ఉద్యమం ప్రారంభ దశ దళిత్ శక్తి ప్రోగ్రాం-డిఎస్పీ



ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన గ్రామం తెరట్టుపల్లి మండలం గట్టుప్పల్ జిల్లా నల్గొండ వాస్తవ్యులు బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్, రాష్ట్ర కార్యదర్శిని ధర్మ సమాజ్ పార్టీ- డిఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా (సూర్యాపేట యాదాద్రి భువనగిరి నల్గొండ) రీజినల్ ఇన్చార్జిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు గౌరవ డాక్టర్ విశారదన్ మహారాజుకు ప్రత్యేకమైన జై భీమ్ తెలియ చేసుకుంటున్నాము. ఈ సందర్భంగా బరిగేల దుర్గాప్రసాద్ గారికి నల్లగొండ జిల్లా కమిటీ తరపున జిల్లాకు ఆహ్వానం పలుకుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

# సివిల్ సప్లై కార్మికులు సమ్మె

## దేవేందర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న ప్రజా పంపిణీ పథకం రేషన్‌కార్డు కలిగిన 3 కోట్ల వినియోగదారులకు పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులను మండల పాయింట్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు 40 సంవత్సరాల నుండి ప్రజా పంపిణీ పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు హమాలీ కార్మికులు తమ వీపులపై క్వింటాల్ల కొద్ది బరువులు మోస్తూ 187 మండల పాయింట్లలలో ఎగుమతి, దిగుమతి చేస్తుంటే, ప్రభుత్వం సివిల్ సప్లయిస్ హమాలీలను కార్మికులుగా గుర్తించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలుపుకొన్నందుకు నిరసనగా బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో హమాలి కార్మికులు సమ్మె చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అనేక పోరాటాల, ఉద్యమాల తర్వాత ప్రభుత్వం యూనియన్లతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచి అమలు చేస్తామని అంగీకరించి, అమలు చేయకుండా దాటవేయడాన్ని ఆయన తప్పుబట్టారు. రాష్ట్రంలో 3600 హమాలీలు 160 మంది మహిళా కార్మికులు మండల పాయింట్లలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం జనవరి 2024 నుండి హమాలీ రేట్లను పెంచి అమలు చేస్తామని కమీషనర్ గారి సమక్షంలో జరిగిన చర్చలలో ప్రతి క్వింటాల్ ఎగుమతి, దిగుమతికి రూ.29/%-%లు చెల్లిస్తామని 04.10.2024న ఒప్పందం జరిగినా జి.ఓ. విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేయటాన్ని ఆయన విమర్శించారు. డిసెంబర్ 18న వందలాది మంది హమాలీ కార్మికులు సివిల్ సప్లయిస్ కార్యాలయాన్ని ముట్టడిరచి వెంటనే జి.ఓ.విడుదల చేసి పెరిగిన హమాలీ రేట్లను బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేసి, డిసెంబర్ 31 లోపు జి.ఓ.విడుదల చేసి బకాయిలు చెల్లించకుంటే 1 జనవరి 2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవటాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. ప్రభుత్వ యాజమాన్య సంస్థ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆదర్శ సంస్థగా ఉండాల్సిన కార్పొరేషన్ చేసిన నిర్ణయాలను అమలు చేయకుండా సంవత్సరం గడిచిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. సివిల్ సప్లయిస్ హమాలీలకు, మహిళా కార్మికులకు ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లకు వెంటనే విడుదల చేసి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సివిల్ సప్లయిస్ గోడోన్‌లలో సొంత గోడౌన్లు నిర్మించకుండా అద్దె గోడౌన్‌లలో కొనసాగిస్తూ లక్షలాది రూపాయలను ప్రైవేటువారికి దారాదత్తం చేయటం ప్రభుత్వానికి విపరీతమైన నష్టం వస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జి.ఓ. ప్రకారం అన్ని మండల పాయింట్లలలో సొంతగోడౌన్‌లు నిర్మించి, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. హమాలీ కార్మికులకు ఇయస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసినా ఇయస్ఐ సౌకర్యం కల్పించనందున, ప్రభుత్వం వెంటనే హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వం హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించి, పెన్షన్ సౌకర్యాన్ని కల్పించటంలో నిర్లక్ష్యం చేయటాన్ని ఆయన తప్పుబట్టారు. సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే జి.ఓ.విడుదల చేసి బకాయి హమాలీ రేట్లను చెల్లించి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో సమ్మెను ఆపాలని లేనిచో నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఆయన హెచ్చరిక చేశారు జిల్లావ్యాప్తంగా అన్ని గోదాంలలో ఎగుమతి దిగుమతి నిలిచిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అమాలీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు జానయ్య నాగరాజు బుచ్చయ్య గిరి యాదయ్య లింగయ్య సైదులు ఎల్లయ్య రామస్వామి జానీ శ్రీను లక్ష్మయ్య వెంకన్న పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురుతుంది

## పిల్లి రామరాజు యాదవ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం వన్ టౌన్ పరిధిలోని 9వ వార్డు నుండి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి యువత, మహిళలు పెద్ద ఎత్తున 200 మందికి పైగా పార్టీలో చేరటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా 10 సంవత్సరాల నుండి ప్రజలకు చేసిన మంచి పనులను, దేశంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే త్వరగా అభివృద్ధి జరిగింది అని గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లతో ప్రజల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు అమలు పరిచడంలో వివఫలం అయింది అని రైతులను, నిరుద్యోగులను, మహిళలను, దళితులను, బీసీలను ఇలా అన్ని వర్గాలకు డిక్లరేషన్ పేరిట దొంగ హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని మోసం చేసింది అని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా ప్రజల పక్షాన బీజేపీ పోరాడి అమలు చేసేలా ప్రయత్నం చేస్తామని లేని పక్షంలో రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో ( గ్రామ పంచాయతీ, మున్సిపల్) తగిన బుద్ధి చెపుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పొతేపాక సాంబయ్య, లకడాపురం వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశం, నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు ఈర్ల సైదులు, మునుపటి కిరణ్, నాంపల్లి రమేష్, ఉంగరం సాయి, మునుపటి నగేష్, నాంపల్లి ముత్తయ్య,అర్జున్, రజినీకాంత్,కృష్ణ, రాములు, రేణుక, పద్మా, చంద్రారెడ్డి, రాణి కళ్యాణి, ఈశ్వరి,అమృతమ్మ, రవీందర్, రఘు, వంశీ, రమేష్, విజయ్ కుమార్, రాజు, వేణు విగ్నేష్, శ్రీకాంత్,మధు మరియు 200 మందికి పార్టీ కండువా కప్పి పార్టీలో జాయిన్ చేసుకోవడం జరిగింది. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు.

# పోరుబాటను జయప్రదం చేయండి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025వ సంవత్సరములోనైన ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మండల కమిటి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవాని స్వంత ఇంటి కళ నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందిరికి ఇవ్వాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల నుండి గుంజుకున్న భూములను తిరిగి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్‌పహాడ్ మండలంలోని గాజులమల్కాపురం నుండి వయా నెలమర్రి, భక్తళాపురం, తిరుమలగిరి వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 3 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేసి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు టెండర్ వేయకపోవడం పనులు ప్రారంభం కాకపోవడం ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. 40 సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల రాకపోకలకు సరైన రహదారులు లేకపోవడం జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి 20 కిలోమీటర్లు అదనంగా ప్రయాణము చేయాల్సి వస్తుందన్నారు. అలాగే రావిచెర్వును రిజర్వాయిర్ చేసి మినిట్యాంక్ బండ్‌గా నిర్మించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని నెమ్మాది కోరారు. మండలంలో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణం చేపట్టాలని రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు చేసి సాధించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి, రణపంగి కృష్ణ, అడివయ్య, ఇరుగు రమేష్, బుచ్చిరాములు, నెమ్మాది పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తా

## కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తానని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన సంవత్సర డైరీలను తయారు చేయించి సభ్యులకు అందజేస్తున్నమన్నారు. కమిటి ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తియిందని ఇప్పటి వరకు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, నూతన విధివిధానాలతో ముందుకు వెళ్తామన్నారు. గత పాలకవర్గం నిర్వహణ లోపాలు వెలికితీసి ఆడిట్ నిర్వహించి జనవరిలో కొత్త ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. భవిష్యత్తులో పబ్లిక్‌క్లబ్ సూర్యాపేట పౌరులందరికి ఉపయోగపడే విధంగా తయారు చేస్తామన్నారు. గతంలో స్విమ్మింగ్‌పూల్ శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో వాటిని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సహాయ కార్యదర్శి బొల్లెద్దు దశరథ, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, సభ్యులు శనగాని రాంబాబు, పోలెబోయిన నర్సయ్య యాదవ్, నిమ్మల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సహాయం అందచేత



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తురక చిన్న లింగయ్య రోడ్డు ప్రమాదానికి గురికావడంతో బుధవారం ఐఎఫ్‌టియూ అనుబంధ సంస్థ అయిన ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుంజ నరసింహారావు,ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్‌లు లింగయ్య కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందచేశారు.కార్యక్ర మంలో బత్తుల సైదులు,తురక శ్రీను,పిట్టల అంజయ్య,ఎర్రమాద విద్యాసాగర్,తురక పెద్ద లింగయ్య,షేక్ లాలు,శేఖర్,గుంజ నరేష్ పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను పెద్ద నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మహాసభల పోస్టర్‌ను పార్టీ నాయకులతో ఆవిష్కరించి మాట్లాడారు. పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలన్నారు. కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, యోనా, శీలం శ్రీను, మురళీ, వీరమల్లు, ఇందిరాల త్రివేణి, శంభయ్య, వెంకన్న, వీరబాబు, తిరపయ్య, కిషోర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఘనంగా రుద్రాక్షి దుర్గయ్యకు సన్మానం

## ఆర్.నర్సింహా

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రుద్రాక్షి దుర్గయ్యకి ఘనంగా పదవి విరమణ సన్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్. నల్లగొండ జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా మలేరియా అధికారిగా పదవి విరమణ చేసిన రుద్రాక్షి దుర్గయ్య ప్రమీల పుణ్య దంపతులకు బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి తన సర్వీసు మొత్తము ప్రజల కొరకు వెచ్చించి ప్రజల ఆరోగ్యమే నా ఆరోగ్యము అనుకుని అహర్నిశలు ప్రజల కొరకే పని చేసిన మచ్చలేని ఉద్యోగి మన రుద్రాక్షి దుర్గయ్య వారిని ఘనంగా సన్మానించిన వారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్, ఫార్మసిస్ట్ అధికారి నరసింహ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

# తెలంగాణలో వందశాతం అక్షరాస్యతకు ప్రభుత్వం కృషి

## భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో 100% అక్షరాస్య సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం రోడ్ లో ఉన్న మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలోకోదాడ శాసన సభ్యురాలు నల్లమాద పద్మావతి రెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గురుకులాలలో, సన్నా బియ్యంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని పెట్టబోతున్నామని తెలిపారు. పోషకాహార విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించటం ప్రజా ప్రభుత్వం లక్ష్యం అనిఅన్నారు. సమాజంలో విద్య ద్వారానే గుర్తింపు వస్తుంది అని అందుకే మా ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నట్లు తెలిపారు. అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో 200-300 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయి లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీ తో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.మా ప్రభుత్వం లో సాంఘీక న్యాయం చేకూర్చేందుకు అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చుతున్నామని తెలిపారు. ఈ నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని, గత రాత్రి హుజూర్ నగర్ ఎస్ సి సంక్షేమ బాలుర పాఠశాల విద్యార్థులతో భోజనం చేసానని, ఉదయం హుజూర్ నగర్ సబ్ జైలు ఖైదీలను కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పాఠశాలకి వచ్చి విద్యార్థులతో ముఖాముఖీ అవుతు భోజనం చేయటం చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్టంలోని ఎస్ సి, ఎస్టీ,బిసి, మైనార్టీ లకి చెందిన 6 లక్షల మంది విద్యార్థుల సంక్షేమం కొరకు వారిలో విద్య ప్రమాణాలు, పోషకాలు పెంచేందుకు ప్రభుత్వం పై 600 కోట్ల భారం పడిన 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు.రేపటి దేశ భవిష్యత్ నేటి విద్యార్థులపైననే ఆధారపడి ఉంటుంది అన్నారు. వారికి నాణ్యమైన విద్య అందించి తెలంగాణ విద్యార్థులకి ప్రపంచంలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా త్వరలో అందరికి సన్న బియ్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, పాఠశాలలకి పౌర సరఫరాల శాఖ ద్వారా సప్లై చేసిన బియ్యం నాణ్యత బాగుందని తెలిపారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ మన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి పాఠశాల లోకి దోమలు రాకుండా మెస్ డోర్లు, ఐ ఐ టి, నీట్ లాంటి పరీక్షలకి సిద్ధం అయ్యేందుకు పుస్తకాలు, మినరల్ వాటర్ కొరకు ఆర్వో ప్లాంట్, డిజిటల్ క్లాస్‌లకి ప్రొజెక్టర్ కావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి ద్రుష్టి తీసుకొని రాగా మెస్ డోర్లకి 2 లక్షలు, ఆర్వో ప్లాంట్ కి 2 లక్షలు, ఐఐటి నీట్ పరీక్షలకి బుక్స్,ప్రొజెక్టర్ మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాం



క్షలు తెలుపుతూ పాఠశాలలో విద్యార్థులు ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు అందరు ఇంగ్లిష్‌లో మాట్లాడటం చాలా సంతోషం అని, ఉపాధ్యాయులు, అధ్యాప కులు రాత్రి 9 వరకు ఉండి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవటం చాలా అభినందనీయం అని ఇంటర్, పదవ తరగతిలలో నూరుశా తం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలని ఇంటర్ నుండి డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పారా సీతయ్య ఎర్నేని బాబు, ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, ఆర్‌డిఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ వాజీద్, ఎంఈఓ సలీం షరీఫ్, ప్రిన్సిపల్ మాధురి శర్మ, ఆర్‌ఐ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# శ్రీశ్రీశ్రీ కానుబా కృష్ణమటంలో నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాట్లు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కొత్తపల్లి శ్రీశ్రీశ్రీ కానుభ కృష్ణ మఠం గోపాలస్వామి ఆలయంలో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మటం పీఠాధిపతి లక్ష్మణ్ బావోజీ మహారాజ్ అన్నారు. జై సేవాలాల్, భోగి బండార్, జగదంబ, పూజా కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కొత్తపెల్లి గుట్టకు సమీపంలో కిషన్ పెల్లి, మాల్ మార్గంలో ఉంటుందని స్వామీజీ తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు.

# స్వామివారి దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ వీరికి మొదటగా ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు ఆలయ అర్చకులు అందజేసినారు. ఆలయ ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. బుధవారం వివిధ విభాగాల నుండి 83,26,642/- ఆదాయపు సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.



బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వీరికి మొదటగా ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు ఆలయ అర్చకులు అందజేసినారు. ఆలయ ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : వాసవిక్లబ్ ఆధ్వర్యంలో చీదెళ్ల సుధాకర్ ధాతృత్వంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వాసవిక్లబ్ సభ్యులు రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, కొండలు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రామ్‌నరేష్, అనంతరాములు పాల్గొన్నారు.



# ఆలయంలో అత్యంత వైభవోపేతముగా ధనుర్మాస ఉత్సవాలు

## గుట్టలో పోటెత్తిన భక్తజనం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో పెరిగిన భక్తులరద్దీ, అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. స్వామివారిధర్మ దర్శనానికి 2 గంటలు సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనం గంటన్నర సమయంపట్టింది. నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు. మరోవైపు. భక్తుల రద్దీ ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తు లతో, లడ్డు ప్రసాదం కౌంటర్లు, నిత్య కళ్యాణం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది. ఉదయం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళ హారతులతో పాల్గొన్న మహిళలు.

## రోడ్డు భద్రతల పై అవగాహన పెంచుకోని ప్రమాదాలను నివారించి

# ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ





భువనగిరి, మేజర్‌న్యూస్ : దేశ వ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే "జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై -2025" అవగాహన పెంచుకొని, ప్రమాదాను వివరించి, ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలని, జిల్లా రవాణా శాఖ అధికారి సాయికృష్ణ సూచించారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డ్రైవర్ ఉద్యోగులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ప్రమాద తీవ్రత తగ్గించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో, యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల యాదగిరిగుట్ట కొండపైన ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగకుండా ప్రమాద తీవ్రతను తగ్గించిన యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ నరసింహను అభినందించి శాలువాతో సత్కరించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరుగకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది తో కలిసి "జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025" స్టిక్కర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఇమ్రాన్, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, డిపో డ్రైవర్లు, కండక్టర్లు గ్యారేజ్ సిబ్బందిలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ

## పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం

భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కేంద్రంలోని రైతులకు పథకం ద్వారా వారి ఖాతాలలో 6000 నుండి 10000 వరకు పెంచి జమ చేయనున్నట్టు భువనగిరి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రత్నపురం బలరాం అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి క్షీర అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు (ఆంగ్ల) నూతన సంవత్సర కానుకగా రైతులకు కిసాన్ సామ్మన్ నిధి ద్వారా 6000 నుండి 10000 రూపాయలకు పెంచరని ఈ పెంపు ద్వారా 9 కోట్ల 75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని వ్యవసాయం చేసే ప్రతి రైతు కుటుంబంతో కలిసి ఆనందంగా ఉండేందుకు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వై జయంతి, పదరాజు ఉమా శంకర్ రావు, జనగాం నరసింహ చారి, ఉడుత భాస్కర్, మేడి కోటేష్, నరాల శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఎదగని సంతోష్, పల్లెపటి వెను, కలకొండ రాము, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు బాల శంకర్, దాసరి స్వామి, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,గీస కొండల్, పెంట బోయిన నాగరాజు, వాస నర్సింగ్, రావుల సంతు, చిన్నగారి శ్రీను, ప్రేమ్ కుమార్, వంతు సన్నీ పాల్గొన్నారు.

